W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

17-4-2025



10

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

- రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు గల కారణాలపై అధ్యయనం చేయాల
- ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ చికిత్స నిమిత్తం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ తరపున ప్రణాళిక రూపొందించాలి



03

# విరుచుకుపడిన.. వడగళ్ల వాన

## ఖమ్మం రైతుల కన్నీటి ముక్కలు.. పంటలు తడవడంతో అన్నదాత ఆక్రందన

ఖమ్మం, మహా

తెలంగాణ రాష్ట్రాన్ని అకాల వర్షాలు ముదురగా వెంటాడుతున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వడగళ్ల వాన రైతుల భవిష్యత్తును నాశనం చేసింది. శ్రమించిన వ్యవసాయ కృషికి నష్టమే దక్కింది. కల్లాల్లో ఆరబోసిన మిరప, ధాన్య రాశులు తడిసిపోయాయి. తోటలలో మామిడికాయలు నేలచూశాయి. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, నిబంధనలు, అధికారుల నిర్లక్ష్యంతో అది అందుకుందో లేదో అన్న అనుమానంలో రైతులు ఉన్నారు. విపత్తు మానని వర్షాలు ఇంకా ముం చుకొచ్చే సూచనలు వాతావరణ శాఖ ఇస్తుండటంతో, రైతులపై ఆందోళనమయం అలుముకుంది. ఈ నివేదికలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన వాతావరణ విపత్తు పరిణామాలను, రైతుల గుండెచప్పుడు విన్నట్టు ఆవిష్కరిస్తాం.



**మామిడి రైతుల బతుకు బుగ్గిపాలు**

వైరా రూరల్ మండలంలోని తాటిపూడి, నారపునేనిపల్లి, ఖానాపురం ప్రాంతాల్లో మామిడి తోటలపై వడగళ్ల వాన దాడిచేసింది. పూవుల వాయిదా దగ్గరగా ఉండగానే కాయలు నేల రాలిపోవడంతో ఈ సీజన్ ఆశలన్నీ చిగురకోసే లోపే తుడిచిపోయి నష్ట య్యాయి. వడగళ్ల తాకిడికి భద్రాద్రి జిల్లాలో కొన్ని తోటలు పూర్తిగా ధ్వంసమైనా, నిబంధనల ప్రకారం "తోట పూర్తిగా నేలకొరగాలి" అనే షరతు వల్ల రైతులు పరిహారం దక్కదన్న భయంతో ఉన్నారు.



08

## సింగరేణి విస్తరణకు నైనీ గని తొలిమెట్టు

**ప్రజా పాలనలో ఇతర రాష్ట్రాలకు సింగరేణి విస్తరణ**

సింగరేణి సంస్థ తన 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించుకోవడం ఒక సువర్ణ అధ్యాయమని, ఒడిశా రాష్ట్రంలో నైనీ గని ప్రారంభంతో సింగరేణి తన విశ్వవ్యాప్త విస్తరణకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు పేర్కొన్నారు.



05

## కక్షసాధించేందుకు బీజేపీ ఈడీని వాడుతోంది

**ఖమ్మం జీఎస్టీ కార్యాలయ ముట్టడి: కాంగ్రెస్ ధ్వజెత్తిన నిరసన**

కేంద్రంలోని మోదీ ప్రభుత్వ పతనానికి బీజం పడిందని, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే దిశగా చర్యలు కొనసాగిస్తున్నారని ఆరోపిస్తూ ఖమ్మంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించాయి. ఈడీ దాడుల పేరుతో కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ లాంటి వారిపై జరుగుతున్న వేధింపులకు వ్యతిరేకంగా ఖమ్మం జీఎస్టీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ ముట్టడి చేపట్టింది.

# భూ సమస్యలకు పరిష్కారం కోసమే భూ భారతి

కూసుమంచి మార్చి 16, మహా: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన భూ భారతి పోర్టల్ కు గతంలోని ధరణి పోర్టల్ కు చాలా తేడా ఉందని, భూ సమస్యలు పరిష్కారం కోసం ఈ పోర్టల్ ఉపయోగపడుతుందని, తద్వారా రైతులకు మేలు జరుగుతుందని కూసుమంచి తహసీల్దార్ కరుణ శ్రీ అన్నారు. బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తహసీల్దార్ కరుణశ్రీ మాట్లాడుతూ చట్టం, దాని పద్ధతులు అనే రెండు అంశాలను ప్రభుత్వం ఆధారంగా తీసుకొని భూమాతను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి అవకాశం కల్పించిందని వివరించారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ) ను ఏర్పాటు చేసి భూమి విలువ 5 లక్షల



లోపు ఉన్నపక్షంలో ఆర్డీవో స్థాయి,5 లక్షలకు పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించారని ఆమె తెలిపారు.

తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలో సమస్య పరిష్కారం కాని పక్షంలో సీసీఎల్ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ, దేవాదాయ, వక్ఫ్ బోర్డు భూములను ఎవరైనా ఆక్రమించి పట్టాలు చేసుకున్న పక్షంలో కేసులను నమోదు చేయడం జరుగుతుందన్నారు. గుడ్డిగా రిజిస్ట్రేషన్ చేసే అవకాశాలు ఏ మాత్రం ఉండవని ఆమె అన్నారు. ఒక గ్రామ పరిధిలోని భూముల వివరాలు పూర్తిగా తహసిల్దార్, ఆర్డీఓ, కలెక్టరేట్, కార్యాలయంలో పొందుపరచడం జరుగుతుందని, జమాబంధు తరహాలో భూభారతి పోర్టల్ కొనసాగుతుందని ఆమె అన్నారు. ఈనెల 19న ఉదయం 10గంటలకు రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సు భారీగా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని, తద్వారా భూమాత పోర్టల్ పై అవగాహన కల్పుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ..

### ఒకరికి తీవ్ర గాయాలు..మరోకరికి స్వల్పగాయాలు.. కూసుమంచి మండల కేంద్రంలో ప్రమాదం

కూసుమంచి, ఏప్రిల్ 16, మహా: ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదం లో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడగా, ఒక మైనర్ బాలుడు గాయపడ్డారు. ఈ ఘటన కూసుమంచి మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం



మండలంలోని పెద్ద పోచారం గ్రామానికి చెందిన ఇందుర్తి శ్రీనివాస్ రెడ్డి అతని ద్విచక్ర వాహనంపై పోచారం వైపు వెళ్తుండగా, కూసుమంచి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఇందుర్తి శ్రీనివాస్ రెడ్డికి తీవ్ర గాయాలు కాగా, జీళ్ల చెరువు గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలుడికి స్వల్ప గాయాలైయ్యాయి. కాగా గుర్తించిన స్థానికులు కూసుమంచి లోని వజ్ర హాస్పటల్లో చికిత్స నిమిత్తం తరలించారు. ప్రస్తుత ఇద్దరు చికిత్స పొందుతున్నారు.

**మానవత్వం చాటుకున్న జర్నలిస్టులు, యువకులు..**

కూసుమంచి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల సమీపంలో రెండు మోటార్ సైకిల్ ఢీకొన్న ప్రమాద ఘటనలో ఇద్దరు గాయపడగా సంఘటన విషయం తెలుసుకున్న జర్నలిస్ట్ కమిటీ అధ్యక్షుడు పెండ్ర అంజయ్య, మేడవరపు రాంబ్రహ్మం, స్థానిక యువకులు మహ్మద్ రఫీ, పోచారం రాంరెడ్డి, ఇందుర్తి వెంకట్ రెడ్డి, యువకులు అక్కడికి వెళ్లి క్షతగాత్రులను స్థానిక వజ్రా ఆసుపత్రికి తరలించారు. 108 వాహనం కోసం ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో మోటార్ సైకిళ్ళ, ఆటోల్లో క్షతగాత్రులను స్థానిక వజ్రా ఆసుపత్రికి తరలించగా, శ్రీనివాసరెడ్డి పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. అలాగే జీళ్ళచెరువు గ్రామానికి చెందిన మైనర్ బాలుడ్ని వజ్రా ఆసుపత్రిలో ఉంచి చికిత్స అందించారు. కూసుమంచి జర్నలిస్ట్ కమిటీ అధ్యక్షుడు పెండ్ర అంజయ్య, మేడవరపు రాంబ్రహ్మం మైనర్ బాలుడి వద్ద ఉండి వైద్యసేవలను అందించారు. అనంతరం తల్లి, బంధువులకు సమాచారం అందించారు.

## చేగొమ్మలో మా ఇంటి మణిదీపం



కూసుమంచి, ఏప్రిల్ 16, మహా: కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామం లో మా ఇంటి మణి దీపం, పోషణ శిక్షణ కార్యక్రమాన్ని ఐసీడీఎస్ అధికారులు ఘనంగా నిర్వహించారు. చేగొమ్మ గ్రామానికి చెందిన తాటికొండ వినయ్ కుమార్, విందు దంపతులకి ఇద్దరు ఆడ పిల్లలు పుట్టారనే విషయాన్ని తెలుసుకున్న ఐసీడీఎస్, మండల అధికారులు చేగొమ్మ గ్రామానికి చేరుకుని దంపతులను సన్మానము చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడ పిల్లలు జన్మించారంటే లక్ష్మీ దేవతలు పుట్టినట్లేనని, సమాజం లో అన్ని రంగాలలో మగవారితో పాటుగా ఎదుగుతున్నారని తెలిపారు. అలాగే ఆడ పిల్లా సంఖ్య తక్కువ గా ఉండటం వల్ల ప్రతి ఒక్కరూ ఆడ పిల్లలు అని గర్భములో చంపి వేసే ప్రక్రియ జరిగిందని, అలాంటి చర్యలు మహా పాపము అని, అలా ఎవరు చేయొద్దు అని అన్నారు. మన ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మిలిఖాన్ అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆడ బిడ్డ పుడితే ఇంటికి వెళ్ళి సన్మానం చేసే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమములో సీడీపీఓ కవిత, స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, అంగన్వాడీ సూపర్వైజర్లు ,ఏఎన్ఎం శ్రీలత, చేగొమ్మ గ్రామ సెక్రెటరీ వెంకట్, అంగన్వాడీ టీచర్లు,ఆశ కార్యకర్తలు ,గ్రామస్తులు బాలింతలు, అందరూ పాల్గొని ఈ కార్యక్రమన్ని విజయవంతం చేశారు. అలాగే సర్టిఫికెట్ అందజేశారు.

## లోవోల్టేజ్ విద్యుత్ సమస్యను పరిష్కరించిన ఏడిఈ



కూసుమంచి, మార్చి 16, మహా: మండల కేంద్రంలోని కాకతీయ నగర్ లో లో విద్యుత్ సమస్య ఉందని పలువురు సమస్యను విద్యుత్ శాఖ ఏడీఈ కోక్యానాయక్ దృష్టికి తేవడంతో వెంటనే స్పందించి ఏఈ,అశోక్,లైన్ ఇన్స్పెక్టర్ పుల్లయ్య,జేఎల్ఎం బాలాజీ దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కారం అయ్యే విధంగా చొరవ తీసుకొని పాత ట్రాన్స్ఫార్మర్ ను తొలగించి కొత్తగా 100 కేవీ ట్రాన్ ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. వోల్టేజ్ సమస్యను విద్యుత్ శాఖ అధికారులు పరిష్కరించారు. విద్యుత్ శాఖ అధికారులు ఈ సమస్యను పరిష్కరించడానికి వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో తగిన చర్యలు తీసుకున్నారు. ఈ సమస్యను పరిష్కరించడం ద్వారా ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా లభించేలా చేశారు. ఎట్టకేలకు బుధవారం లో వోల్టేజ్ సమస్య పరిష్కారమైంది. మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు ఏడిఈ, ఏఈ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కాకతీయ నగర్ ప్రజలు ఏఈ అశోక్,ఏడిఈ కోక్యా నాయక్, లైన్ ఇన్స్పెక్టర్ పుల్లయ్య,జేఎల్ఎం బాలాజీ కు మరియు సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపారు. దీంతో ఆ కాకతీయ నగర్ ప్రాంతవాసులు ఆనంద వ్యక్తం చేశారు.

## ఆడపిల్లకు ఆత్మీయ కానుక



తల్లాడ, ఏప్రిల్, 16( మహా): మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో బుధవారం ఐసిడియస్ ఆధ్వర్యంలో "మాఇంటి మణిదీపం" కార్యక్రమంలో భాగంగా ఆడపిల్ల కు జన్మనిచ్చిన గోనా దీప్తి ని అధికారులు స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, బేటీ బచావో బేటీ పడావో ప్రశంసా పత్రాన్ని అందించి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జి శివప్రసాద్,ఎంపిడిఓ ఎ సురేష్ బాబు,ఎసిడిపిఓ జి నవ్యశ్రీ, సూపర్వైజర్ కె సత్యవతి, ఎఎన్ఎం విజయలక్ష్మి, రాంబాయి,గ్రామపంచాయితీ సెక్రెటరీ ఎన్ వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్లు నాగరత్నం,వెంకటనర్సమ్మ, నాగమల్లీశ్వరి,నాగేంద్ర, ఆశాకార్యకర్తలు రాణి,రమణ,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి రమేష్..

తల్లాడ, ఏప్రిల్, 16( మహా): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలోని గ్రామపంచాయితీ సమీపంలో డ్వాక్రా మహిళలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుకు మంచి గిట్టుబాటు ధరతో వడ్లను కొనుగోలు చేస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల మేరకు తేమశాతం చూసుకొని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.



# విరుచుకుపడిన.. వడగళ్ల వాన

## ఖమ్మం రైతుల కన్నీటి ముక్కలు | ఆరబోసిన పంటలు తడవడంతో అన్నదాత ఆక్రందన | వేగంగా సర్వేలు, పరిహారం ఆలస్యం.. ఆవేదనలో రైతులు

**ఖమ్మం - మహా:** తెలంగాణ రాష్ట్రాన్ని అకాల వర్షాలు ముదురగా వెంటాడుతున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వడగళ్ల వాన రైతుల భవిష్యత్తును నాశనం చేసింది. శ్రమించిన వ్యవసాయ కృషికి నష్టమే దక్కింది. కల్లాల్లో ఆరబోసిన మిరప, ధాన్య రాశులు తడిసిపోయాయి. తోటలలో మామిడికాయలు నేలచూశాయి. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, నిబంధనలు, అధికారుల నిర్లక్ష్యంతో అది అందుకుందో లేదో అన్న అనుమానంలో రైతులు ఉన్నారు. విపత్తు మానని వర్షాలు ఇంకా ముంచుకొచ్చే సూచనలు వాతావరణ శాఖ ఇస్తుండటంతో, రైతులపై ఆందోళనమయం అలుముకుంది. ఈ నివేదికలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన వాతావరణ విపత్తు పరిణామాలను, రైతుల గుండెచప్పుడు విన్నట్టు ఆవిష్కరిస్తాం. గత రెండు రోజులుగా ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వాన ఖమ్మం జిల్లాలో పంటలను సమూలంగా దెబ్బతీసింది. కల్లూరు, తల్లాడ, వేంసూరు, వైరా మండలాల్లో వరి, మొక్కజొన్న, మిరప పంటలు తడవడంతో రైతులు విరిగి పోయారు. కల్లాల్లో ఆరబోసిన పంటలు తడవడం వల్ల పంట నాణ్యత తగ్గి, మార్కెట్ ధర భారీగా పడిపోవడాన్ని రైతులు భయపడుతున్నారు. తల్లాడ మండలంలోని కుర్నవల్లిలో రూ.57 లక్షల నాబార్డు నిధులతో నిర్మిస్తున్న సొసైటీ షెడ్డు కూలిపోయింది. లింగాల, ఎర్రబోయినపల్లి, చంద్రుపట్ల గ్రామాల్లో ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. రంగు మారిన పంటలు మార్కెట్‌కి అనర్థంగా మారడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. వైరా రూరల్ మండలంలోని తాటిపూడి, నారపునేనిపల్లి, ఖానాపురం ప్రాంతాల్లో మామిడి తోటలపై వడగళ్ల వాన దాడిచేసింది. పూవుల వాయిదా దగ్గరగా ఉండగానే కాయలు నేలరాలిపోవడంతో ఈ సీజన్ ఆశలన్నీ చిగురకోసే లోపే తుడిచిపోయినట్లయ్యాయి. వడగళ్ల తాకిడికి భద్రాద్రి జిల్లాలో కొన్ని తోటలు పూర్తిగా ధ్వంసమైనా, నిబంధనల ప్రకారం "తోట పూర్తిగా నేలకొరగాలి" అనే షరతు వల్ల రైతులు పరిహారం దక్కదన్న భయంతో ఉన్నారు. ఖమ్మం జిల్లాలో వ్యవసాయ శాఖ ప్రాథమిక నివేదిక ప్రకారం 4326 ఎకరాల్లో పంటలు నాశనమయ్యాయి. కల్లూరు మండలంలో వరి 1,518 ఎకరాలు, తల్లాడలో వరి 550 ఎకరాలు, మొక్కజొన్న 50 ఎకరాల్లో నష్టం జరిగింది. కురిసిన వర్షాలపై అధికారులు సర్వే చేస్తున్నప్పటికీ, పూర్తి నివేదిక ప్రభుత్వం చేతికి అందకపోవడంతో పరిహారం ప్రకటించలేదన్న పరిస్థితి. ఏప్రిల్ 25న మాత్రమే ప్రభుత్వం తుది ప్రకటన చేసే అవకాశం ఉందని సమాచారం.

### వానల ముప్పుతో కోతలు వాయిదా..

వాతావరణ శాఖ ఈ నెలాఖరు వరకు వర్షాలు పడతాయని హెచ్చరించడంతో, రైతులు కోతలను వాయిదా వేస్తున్నారు. ఇదే సమయంలో కల్లాల్లో నిల్వ చేసిన పంటలు తడిసిపోవడం వల్ల తక్కువ ధరలకు అమ్మకానికి మంజూరవ్వడం వంటి ఆందోళనలు రైతుల్లో నెలకొన్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ పరిహార ప్రకటన శీఘ్రంగా రావాలని, అన్ని నష్టాలను గుర్తించి న్యాయం చేయాలని రైతులు

### రైతుల ఆశలు తారుమారు.

పంటల నష్టం 33 శాతానికి మించితే మాత్రమే పరిహారం వర్తించాలన్న నిబంధనల వల్ల, పలు ప్రాంతాల్లో నష్టం జరిగినా రైతులు అర్హత కోల్పోతున్నారు. ముఖ్యంగా కల్లాల్లో ఆరబోసిన ధాన్యం, మిరప పంటలు తడవడం వలన నష్టం అయినా, ప్రభుత్వ పరిహార పరిధిలోకి రావడంలేదు. మామిడి, బొప్పాయి వంటి తోటలపై కూడా పరిమిత పరిహారమే ఉంటుందన్న నిజం రైతులను ఆవేదనలో ముంచుతోంది.

## ఆడపిల్లతోనే ఇంటికి పరిపూర్ణత

**ఖమ్మం, ఏప్రిల్ -16, మహా:** ప్రేమానురాగాలకు ప్రతీకైన అమ్మాయి పుడితే ఇంటికి పరిపూర్ణత వస్తుందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రూపొందించి ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా జిల్లా అధికార్లచే నిర్వహించే మా పాప – మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా రఘునాధపాలెం గ్రామంలోని వాంకుడోత్ సునీత నరేష్ దంపతులకు 19 మార్చి, 2025న రెండవ ఆడపిల్ల జన్మించిన విషయం తెలిసి, వారి ఇంటికి బుధవారం నాడు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ వెళ్లి పాప తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.



## బాధిత కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్ - మహా:** ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన ఏఎస్సై యండీ. సౌకత్ అలీ కుటుంబ సభ్యులకు రూ. 8,00,000/- భద్రత ఎక్సిగ్రేసియా చెక్కు ను శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజే శారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో చంద్రకళ పాల్గొన్నారు.



# ఆటలకే అవమానం

## క్రీడా ప్రాంగణాలు పేరుకే... పరికరాలు మాయమే!

ఉపాధి పథక డబ్బులకు మైదానాల ముసుగు? | మైదానాలపై మోసం... యువత ఆశలకు తాట్లతీగ! | ఖర్చు చేసినా ప్రయోజనం లేని గ్రామీణ క్రీడా ప్రాంగణాలు!

### ప్రభుత్వానికి యువత బలమైన సందేశం .. మైదానాలు మరమ్మతు చేయండి!

"ఇప్పటికైనా స్పందించండి... మా మైదానాలు మాకు ఇచ్చెయ్యండి!" అని గ్రామీణ యువత గళమెత్తుతోంది. ప్రభుత్వం నిజంగా క్రీడాభివృద్ధికి కట్టుబడి ఉంటే, స్థానిక స్థాయిలో స్పందించేలా సర్వేలు జరిపించి, వాస్తవ పరిస్థితులపై అంచనా వేసి, మౌలిక వసతులు అందించాలి. కనీసం ఒక్క గ్రామ మైదానంలో అయినా ఒక ఆటగాడు పుట్టేలా చేయాలంటే, చర్యలు తక్షణమే అవసరం. క్రీడా మైదానాలపై వ్యవస్థవంతమైన పరిశీలన లేకపోవడం వల్ల, లక్షలాది యువత కలలు కలవరపడుతున్నాయి. మైదానాల పేరిట కోట్లు ఖర్చయినా, ఆ మైదానాల్లో పత్తిగింజ నిచ్చెనపై వేయకుండా పోయిన విధంగా ప్రాపకత లేకుండా పోయింది. ఇవి కేవలం రాజకీయ ప్రకటనలు మాత్రమే కాదు %-% యువత భవిష్యత్తుకి ఆధారాలు కావాలి. ప్రభుత్వమైతే మారింది... ఇప్పుడు మారాల్సింది అమలు యంత్రాంగం!

### ఉపాధి పథకం పనుల ముసుగులో నిధుల దారిమళ్లింపు?

ఉపాధి హామీ పథకంలో ఈ మైదానాల కోసం స్థలాలు గుర్తించి, ప్రతిపాదనలు పంపి, అనంతరం మంజూరైన నిధులతో ఇంటి పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని ఒకరోజు చుట్టూ తిరిగాక 'ఇది మైదానం' అని ప్రకటించడమే కీలక కార్యక్రమంగా మిగిలిపోయింది. ఆటల పట్ల శ్రద్ధ లేదు, భవిష్యత్ అవసరాలపై దృష్టి లేదు, ఆటగాళ్ల కలలపై కనీస గౌరవం లేదు. ఇది ప్రభుత్వ సంకల్పాన్ని అనాలోచితంగా నిర్వర్తించిన అధికారుల చేతిలో జరిగిన నైతిక అవినీతిగా చూడాలి.




**ఖమ్మం - మహా:** 'యువత ఆడితేనే పతకాలు పుడతాయి, దేశానికో గర్వకారణం అవుతారు" అని ప్రభుత్వాలు మాట్లాడుతున్న ఈ యుగంలో, గ్రామీణ క్రీడాభివృద్ధి పేరిట జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల్ని ముప్పుతిప్పలు పెట్టి మైదానాల పేరుతో పెద్ద ఎత్తున దుర్వినియోగం చేసిన దృశ్యాలు తెలంగాణ గ్రామాల్లో దర్శనమిస్తున్నాయి. క్రీడా మైదానం ఉందంటే నిజంగా అక్కడ ఆటలే జరిగేవి, యువత జోరుగా పాల్గొనేవారు అనుకునే రోజులు పోయాయి. ఇప్పటి పరిస్థితుల్లో మాత్రం... బోర్డు ఉన్నా మైదానం లేదు, మైదానం ఉన్నా పరికరాలు లేవు, ఆటల తళుకులు తలపోక తప్పని దుస్థితి. ఇది ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వందల గ్రామాల్లో కనిపిస్తున్న క్రీడా రంగ చిత్రం.

### ఒక్కో గ్రామానికి లక్షలు కానీ మైదానాల మౌనం!

ప్రభుత్వం ప్రకటనల ప్రకారం 2022లో గ్రామీణ యువత కోసం ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించాయి. ఖమ్మం జిల్లాలో 505 క్రీడా మైదానాలు, కొత్తగూడెంలో 673 మైదానాలు - ఇలా కలిపి 1178 మైదానాలకు రూ. 50 కోట్లకుపైగా నిధులు వెచ్చించబడినట్లు అధికార గణాంకాలు చెబుతున్నా, అసలు మైదానాలన్నీ మన కళ్లముందే మాయమవుతున్నాయి. వాటిని ఎక్కడ నిర్మించారు? ఎవరు వాడుతున్నారు? వాటి పరిస్థితి ఏమిటి? అనే ప్రశ్నలకు జవాబులు ఏవీ లేవు.

### బోర్డు ఉంది... కానీ బంతిని ఎవరూ చూపలేదు!

బోర్డులు, వాలీబాల్ కోర్టులు మాత్రమే ఉండటం వలన గ్రామీణ యువత ఆశలు చెదిరిపోయాయి. "మైదానంలో ఆడతాం, పతకాల కోసం పోటీ పడతాం" అని కలలు కనే యువత ఇప్పుడు "ఆడే మైదానమే లేనప్పుడు ఆ పోటీలు ఎక్కడ?" అని నిరాశతో చూస్తున్నారు. రెండేళ్లలో ఒక్క మైదానానికి కూడా సరైన క్రీడా సామగ్రి సరఫరా కాలేదన్న వాస్తవం అధికార యంత్రాంగ దౌర్భాగ్యాన్ని బట్టబెడుతోంది.

### స్థలం లేదంటే ప్రైవేట్ స్థలాలు...

కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ భూములులేదని ?ను చెప్పి ప్రైవేటు స్థలాలను మూడు రోజుల అద్దెకు తీసుకొని, ఫోటోకి బోర్డు పెట్టించి మైదానం రూపొందించామన్నట్టుగా "ఫార్మాలిటీ" పూర్తి చేశారు. అలా ఒక ప్రాంతాన్ని క్రీడా ప్రాంగణంగా ప్రకటించి, రెండు రాళ్లు కదిలించి, ఒక స్టీకర్ అటాచ్ చేసి, ఆ తరువాత అక్కడ ఎవరు వచ్చారు? ఎవరు ఆడారు? పరికరాలు ఇచ్చారా? అన్న ప్రశ్నలు అడిగితే... వాడు చెప్పే నిస్సహాయతే దృష్టాంతంగా మారుతుంది.

## నాగులవంచలో మెగా కంటి వైద్య శిబిరం

**చింతకాని, ఏప్రిల్ 16:మహా:** నాగులవంచ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద లైన్స్ కంటి ఆసుపత్రి వైరా ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో అనేక మంది గ్రామస్తులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బి చిరంజీవి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు అంబటి శాంతయ్య, బీజేపీ సీనియర్ నేత మద్దినేని వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కంభం వీరభద్రం, సీపీఎం నాయకుడు ఆలస్యం రవి, గ్రామ పెద్దలు ముత్తినేని వెంకటేశ్వరరావు, ఆలస్యం బసవయ్య, గార్లపాటి కాంతారావు తదితరులు పాల్గొన్నారు. వైద్య సిబ్బందిగా డాక్టర్ రవిచంద్ర, నాగేశ్వరరావు, గోపి, చిన్న, మమత, మల్లిక, శబన పాల్గొని సేవలు అందించారు. గ్రామపంచాయతీ సిబ్బంది కూడా శిబిరం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించారు.



## ట్రాఫిక్ సిబ్బందికి చలువ కళ్లజోళ్లను అందజేత

**ఖమ్మం క్రైమ్ - మహా:** వేసవి ప్రారంభం కావడంతో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది ఎదుర్కొనే అవస్థలను కొంత వరకు తగ్గించడానికి పోలీస్ ఉన్నతాధికారులు పలు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగానే ట్రాఫిక్ విధులు నిర్వర్తించే సిబ్బందికి చలువ కళ్లజోళ్లను బుధవారం పంపిణీ చేశారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ సిబ్బందికి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలని ఉద్దేశ్యంతో నగరంలోని బిలీఫ్ హాస్పిటల్ సౌజన్యంతో అందజేసిన చలువ కళ్లజోళ్లను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, మేడంపూడి రామజ్యోతి, (బిలీఫ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్) చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ ...ఎండ తీవ్రతను తట్టుకొని విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బందికి కంటికి ఎలాంటి ప్రమాదం కలగకుండా అందజేసిన చలువ అద్దాలను ప్రతీ ఒక్కరు చక్కగ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ మోహన్ బాబు, ఆర్ ఐ సాంబశివరావు, ఎస్సై వెంకన్న, సాగర్, రాము పాల్గొన్నారు.



## కక్షసాధించేందుకు బీజేపీ ఈడీని వాడుతోంది

**ఖమ్మం, ఏప్రిల్ 16:మహా:** కేంద్రంలోని మోదీ ప్రభుత్వ పతనానికి బీజం పడిందని, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే దిశగా చర్యలు కొనసాగిస్తున్నారని ఆరోపిస్తూ ఖమ్మంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించాయి. ఈడీ దాడుల పేరుతో కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ లాంటి వారిపై జరుగుతున్న వేధింపులకు వ్యతిరేకంగా ఖమ్మం జీఎస్టీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ ముట్టడి చేపట్టింది. ఈ నిరసన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నాయకత్వం వహించారు. కాంగ్రెస్ పార్టీని అణచివేయాలన్న బీజేపీ కుట్రలు తిప్పికొట్టే స్థాయికి ప్రజలు సిద్ధమవుతున్నారని ఆయన హెచ్చరించారు. "కేసులు పాతవే అయినా, ఎన్నికల ముందు కుట్రలుగా మళ్లీ తెరపైకి తెచ్చి వేధింపులు చేస్తుండటం దారుణం. ఇది న్యాయ పరిపాలన కాదు, రాజకీయ దురుద్దేశం" అని మండిపడ్డారు. రాష్ట్ర గిడ్డంగుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ, "ఈడీ, సీబీఐ వంటి స్వతంత్ర సంస్థలను రాజకీయ సాధనంగా మోదీ ప్రభుత్వం వినియోగిస్తోంది. ప్రజల మద్దతు కోల్పోయిన వారు, కేసుల మీద ఆధారపడే నైతిక దివాళా పాల్కొన నాయకత్వాన్ని ప్రజలు తిరస్కరిస్తారు" అని వ్యాఖ్యానించారు. ఖమ్మం మేయర్ పునుగొల్ల నీరజ మాట్లాడుతూ, "సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ లాంటి నైతికత గల నాయకులపై బహిరంగంగా కక్ష సాధింపు చర్యలు చేపట్టే కేంద్రం, ప్రజల్లో భయమేపించే ప్రయత్నాలు చేస్తోంది. కానీ ఈ కుట్రలు విఫలం కావడం ఖాయం" అన్నారు. ఈ నిరసనలో పలు మండలాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





# ఆర్ఓఆర్ చట్టంపై అధికారులు అవగాహన కలిగి ఉండాలి

ఖమ్మం – మహా: భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అధికారులు సంపూర్ణ అవగాహన కల్గివుండాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. బుధవారం ఇంచార్జ్ కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, రెవెన్యూ శాఖ అధికారులతో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, భూమి హక్కుల భద్రతకు, భూ సమస్యల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. తహశీల్దార్లు చట్టంపై పూర్తి అవగాహన కలిగి, మండల, గ్రామ స్థాయి అధికారులకు అవగాహన కల్పించాలన్నారు. తహసీల్దార్ లు వారి కార్యాలయ సిబ్బందికి చట్టంపై పూర్తి స్పష్టత వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో చట్ట అమలుకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద పాలేరు నియోజకవర్గ నేలకొండపల్లి మండలాన్ని ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. రెవెన్యూ సదస్సులు చేపట్టి, ప్రజల్లో చట్టంపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు షెడ్యూల్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఎంపిడివో, ఎంపీవో, వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులను రెవెన్యూ సదస్సుల్లో భాగస్వామ్యం చేయాలన్నారు. సదస్సులకు కనీసం 500 లకు పైగా జన సమీకరణ చేయాలని, ఫంక్షన్ హాల్, త్రాగునీరు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. ఎటువంటి సమస్యలు లేకుండా రెవెన్యూ సదస్సులు సజావుగా చేపట్టాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసి, వచ్చిన రైతులకు కొత్త చట్టానికి సంబంధించి కరపత్రాలు ఇవ్వడం, వారి సందేహాలను నివృత్తి చేయడం చేయాలన్నారు. సందేహాల నమోదుకు రిజిస్టర్ నిర్వహించాలన్నారు. వాతావరణ పరిస్థితులను గమనిస్తూ, ధాన్య కొనుగోలు లో ఇబ్బందులు తలెత్తకుండా తహశీల్దార్లు చర్యలు చేపట్టాలన్నారు. తహశీల్దార్లు వారి పరిధిలోని కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ సమస్యలుంటే వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. మొక్కజొన్న కొనుగోలులో సమస్యలుంటే మార్క్ ఫెడ్ అధికారులతో సమన్వయం చేసుకొని తగుచర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, కొత్త చట్టం, కొత్త రూల్స్ పై అధికారులు పూర్తి అవగాహన పొందాలన్నారు. చట్టాన్ని ఒకటికి రెండుసార్లు చదివి అవగతం చేసుకోవాలన్నారు. గురువారం నుండి రెవెన్యూ సదస్సులు ప్రారంభించనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంలోని కీలక అంశాలు, తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వ భూముల మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూముల మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, తప్పుచేసిన అధికారులపై ఎలాంటి చర్యలు, సివిల్ కోర్టుల పాత్ర, న్యాయ సహాయం, భూదార్ కార్డు, గ్రామ రెవెన్యూ రికార్డులు తదితర చట్టంలోని అంశాలను విశదీకరించి, రెవెన్యూ అధికారులకు చట్టంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారుల సందేహాలను అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేంద్ర గౌడ్, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లాలోని మండల తహశీల్దార్లు, కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్లు, అధికారులు పాల్గొన్నారు.

### చట్టంలో 11 మాడ్యూల్స్..

వ్యవసాయ, వ్యవసాయేతర భూముల సమర్థవంత నిర్వహణ చేయాలన్నారు. 2020లో ఉన్న రికార్డుల తప్పొప్పులను సరిచేయడానికి ఫిర్యాదుదారు ఒక సంవత్సరం లోపు దరఖాస్తు చేయాలని ఈ దిశగా అవగాహన కల్పించాలని అన్నారు. చట్టంలో 11 మాడ్యూల్స్ ఇచ్చారని, ఒక్కో మాడ్యూల్ లో 2 నుండి 3 మాడ్యూల్స్ ఉన్నాయని అన్నారు. ప్రతి మాడ్యూల్ ని క్లిస్టర్ క్లియర్ గా అర్థం చేసుకొని అమలుచేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు ఎలాంటి సమస్యలు పరిష్కారం అవుతాయనే విషయం రైతులకు సూచించాలన్నారు. కొత్త చట్టంపై రైతుల్లో ఎలాంటి అభద్రతా భావం కలిగి ఉండకూడదని, భూ భారతి ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయనే అనే నమ్మకం ప్రజల్లో కల్పించాలని తెలిపారు. వారసత్వ భూ బదలాయింపు, సాదాబైనామ భూముల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు.

## చింతకానిలో సన్న బియ్యంతో సహపంక్తి భోజనం

**చింతకాని, ఏప్రిల్ 16:మహా:** తెలంగాణ ప్రభుత్వ సన్న బియ్యం పథకాన్ని ప్రజలమధ్య ప్రచారం చేయడానికి చింతకానిలో అధికారులు, నాయకులు కలిసి లబ్ధిదారులతో సహపంక్తి భోజనం చేశారు. చెన్నకేశవ స్వామి దేవాలయ కమిటీ సభ్యుడు తూము బిక్షం ఇంట్లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ కూరపాటి అనంతరాజు మాట్లాడుతూ – "సన్న బియ్యం పథకం ద్వారా పేదలకు ఉపశమనంగా మారుతోంది. దీనిని నిబంధనల మేరకు వినియోగించుకోవాలి. రీసైకిలింగ్ వంటి తప్పులు చేయరాదు" అని సూచించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి మాట్లాడుతూ "ఈ పథకం పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తోంది. ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయం ఇది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు, ఎస్సై నాగుల్ మేరా, వైద్యాధికారి అల్తాఫ్, సీనియర్ నాయకులు మడుపల్లి భాస్కర్, తోటకూరి ప్రగతి, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.





# కలెక్టర్‌కు సన్మానం

## అంబేద్కర్ జయంతి వేడుకల కన్వీనర్ మారపాక రమేష్ కుమార్, దళిత సంఘాల ఆధ్వర్యంలో

**భద్రాద్రి కొత్తగూడెం , ఏప్రిల్ 16 (మహా):** బాబాసాహెబ్ భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలని అత్యంగా ఘనంగా నిర్వహించుటకు పూర్తి సహాయ సహకారాలు అందించిన జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ ను అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మరియు దళిత సంఘాలు ఆధ్వర్యంలో బుధవారం శాలువ,గజ మాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర బాధ్యులు జెబి.శౌరి,దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ, కొత్తగూడెం జిల్లాలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా వందలాది మందితో కొత్తగూడెం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ లోఈ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. 8 లక్షల రూపాయల కు పైగా సింగరేణి సీఅండ్ఎండి బలరాం నాయక్ తోడ్పాటుతో, బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిచ్చెనను ఏర్పాటు చేయడం జరిగిందని, అదే విదంగా అంబేద్కర్ భవన్ కి నిధులు కేటాయించి సంఘాల ద్వారా అంబేద్కర్ భవన్ ను ఉపయోగంలోకి తేవాలని ఈ సందర్భంగా వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర బాధ్యులు జేబీ శౌరి,కూసపాటి శ్రీనివాస్ మాదిగ, మధుసూదన్ చిన్ని, మంద హనుమంతు, తాండ్ర వెంకటేశ్వర్లు, హై కోర్టు న్యాయవాది యెర్రా కామేష్, కాకెళ్ళి సైమన్, బొమ్మెర శ్రీనివాస్, సబ్బారావు నాగేందర్(బుస్సి), చదలవాడ సూరి , కూరపాటి రవీందర్, మందా సాంబయ్య, గడ్డం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పంతులు నాయక్ తండాలో మా ఇంటి మణిదీపం

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం పంతుల్ నాయక్ తండాలో బుధవారం నిర్వహించారు. తేజావత్ పవన్ కళ్యాణ్–సరిత కు ఆడపిల్ల జన్మించటంతో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాలతో మండల అధికారులు ఆడపిల్లకు జన్మని చ్చిన తల్లిదండ్రులను శాల్వతో సన్మానించి, ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పౌష్టికాహార అవశ్యకతను గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్ బాబు, ఎంపీడీవో జి.సురేందర్, ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ దయామణి,



సూపర్వైజర్ రమణ, అంగన్వాడీ టీచర్లు గుమ్మడి అరుణ, విజయలక్ష్మి, రాజకుమారి, బిందు, శ్రీ లక్ష్మి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధిర కోర్టు ఉద్యోగులకి బార్ అసోసియేషన్ సత్కారం

**మధిర , ఏప్రిల్ 16:మహా:** మధిర కోర్టులో జూనియర్ అసిస్టెంట్స్‌గా పనిచేసిన బి. హనీషా (ఇప్పుడు అసిస్టెంట్ ఇంజనీర్) మరియు దివ్య దుర్గ (ఇప్పుడు అకౌంటెంట్ ఆఫీసర్)లను బార్ అసోసియేషన్ ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



హాజరైన మధిర న్యాయమూర్తి రాళ్ళబండి శాంతి లత మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఈ సత్కార కార్యక్రమంలో న్యాయవాదులు, ఏపీపి జే. భద్రయ్య, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో పలు గ్రామాలలో రాయల పర్యటన

**నేలకొండపల్లి, ఏప్రిల్ 16 మహా:** రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ లు మండలం లోని వివిధ గ్రామాలలో బుధవారం పర్యటించారు. మండల కేంద్రంలో బుధవారం మృతి చెందిన



పి.అనురాధ మృతదేహం ను సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఆమె కుమారులు జర్నలిస్టులు పీ.వీ.నాగిరెడ్డి, శ్రీనివాస్డి లను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోసైటీ చైర్మన్ గూడవల్లి రాంబ్రహ్మం, కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్, భద్రయ్య, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజినీ, కడియాల నరేష్, చిదుముల జాన్రెడ్డి, లక్కం ఏడుకొండలు, జెర్రిపోతుల సత్యనారాయణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, కమదన ప్రవీణ్, జర్నలిస్టు సంఘం నాయకులు పోలంపల్లి నాగేశ్వరరావు, ఎస్.నరసింహారావు, ఆడెపు ఉపేందర్, సీపీఎం నాయకులు ఏటుకూరి రామారావు. అనంతరం పైనంపల్లి, సింగారెడ్డిపాలెం తదితర గ్రామాలలో పర్యటించారు. పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## వేసవిలో విద్యుత్ వినియోగం తగ్గింది

**నేలకొండపల్లి, ఏప్రిల్ 16 మహా:** జిల్లాలో వేసవిలో ప్రస్తుతం విద్యుత్ వినియోగం తగ్గిందని విద్యుత్ సంస్థ ఎస్.ఈ. శ్రీనివాసచారీ అన్నారు. నేలకొండపల్లి మండలం లోని కొంగర, ముజ్జుగూడెం, ఆచార్లగూడెం ఫీడర్ లలో కొత్త బ్రేకర్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడారు... జిల్లాలో వ్యవసాయ కనెక్షన్లు విద్యుత్ వాడకం తగ్గటంతో జిల్లా వ్యాప్తంగా విద్యుత్ వినియోగం తగ్గిందని అన్నారు. వేసవి లో ఎలాంటి అంతరాయలు లేకుండా నిరంతరం సరఫరా చేసేందుకు అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఢిమాండ్ తగ్గట్టుగానే సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో విద్యుత్ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వానలు, ఈదురుగాలులు వలన స్థంబాలు పడిపోతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు, సిబ్బంది అప్రమతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ డీఈఈ చింతమళ్ల నాగేశ్వరరావు, ప్రొటెక్షన్ ఏడీ వై.రమేష్కుమార్, కూసుమంచి ఏడీఏ కోక్యానాయక్, నేలకొండపల్లి ఏఈ కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 16 మహా:** అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ ఏసీడీపీవో రత్నకుమారి సూచించారు. మండలం లోని తిరుమలాపురం అంగన్వాడీ కేంద్రాలలో బుధవారం పోషణ పక్షం



కార్యక్రమం ను నిర్వహించారు. గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రసన్నా కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం ను తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన వంటలను తినాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యం.యర్రయ్య, సూపర్వైజర్ పి.నాగమణి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు. ఆశా కార్యకర్తలు. తల్లులు తదితరులు పాల్గొన్నారు. మా ఇంటి మణిదీపం తిరుమలాపురం గ్రామంలో మా ఇంటి మణిదీపం కార్యక్రమం ను నిర్వహించారు. మండల స్పెషల్ ఆఫీసర్ రవిబాబు, ఎంపీడీఓ యం.యర్రయ్య, సూపర్వైజర్ పి.నాగమణి, విజయకుమారి, అంగన్వాడీ టీచర్లు, ఆశా, తల్లులు తదితరులు పాల్గొన్నారు..

FOLLOW: @ANNTELUGU
17-4-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు




# నెత్తురోడిన జాతీయ రహదారి

- ప్రమాదంలో ఒకరు మృతి
- మరొకరికీ తీవ్ర గాయాలు
- గట్టుగూడెం సమీపంలో ఘటన
- ఎదురెదురుగా వస్తున్న లారీలు ఢీ
- ఐదు గంటలపాటు నిలిచిపోయిన ట్రాఫిక్
- గంటల వ్యవదిలో క్లియర్ చేసిన పోలీసు

**దమ్మపేట,ఏప్రిల్ 16 మహా :** మండల పరిదిలోని గట్టుగూడెం శివారులో జాతీయ రహదారిపై మంగళవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.అర్దరాత్రి జాతీయ రహదారి నెత్తురోడిన ఘటనలో అక్కడికక్కడే ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సత్తుపల్లి ,అశ్వారావుపేట నుండి వచ్చే రెండు లారీలు ఎదురెదురుగా బలంగా ఢీకొనడంతో ఒకరు మృతి చెందారు. మరొకరికి తీవ్ర రక్తస్రావంతో కొట్టు మిట్టాడుతున్నారు.అశ్వారావుపేట - ఖమ్మం జాతీయ రహదారిపై అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో రెండు లారీలు ఎదురెదురుగా ఢీ కొన్నాయి, ఈ ప్రమాదంలో రెండు లారీల క్యాబిన్లు నుజ్జునుజ్జు కాగా ఓ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా, మరొక లారీలో ఉన్న డ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కుపోయాడు. ప్రమాద సమాచారం తెలుసుకు న్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని అర్ధరాత్రి క్యాబిన్లో ఇరుక్కుపోయిన డ్రైవర్ ను తీవ్రంగా శ్రమించి రక్షించారు. జెసిబిల సహాయంతో క్యాబిన్ లో ఇరుక్కుపోయిన డ్రైవర్ ను బయటకు తీసి 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## 5 గంటల పాటు ట్రాఫిక్ జామ్

జాతీయ రహదారిపై రెండు లారీలు ఎదురెదురు ఢీ కొనడం తో ఐదు గంటలపాటు ట్రాఫిక్ జామ్ అయ్యింది. వందలాది వాహనాలు రోడ్డుకి ఇరు వైపులా నిలిచిపోయాయి. పోలీసులు జెసిబిల సహాయం తో జాతీయ రహదారిపై ఉన్న లారీలను పక్కకు తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

## పోలీసుల కృషి అమోఘం

జాతీయ రహదారిపై ఇరువైపులా నిలిచిపోయిన ట్రాఫిక్ ను క్లియర్ చేయడానికి పోలీసులు గంటల తరబడి కృషి చేశారు, ఒకవైపు లారీలో ఇరుక్కుపోయిన డ్రైవర్ను ఎంతో శ్రమించి బయటకు తీసి ఆస్పత్రికి పంపించడమే కాకుండా, ట్రాఫిక్ క్లియర్ చేయడంలోనూ అంతే శ్రమించారు, వందలాది వాహనాలు రహదారిపై నిలిచిపోవడంతో డ్రైవర్లు కూడా సహనంతో సహకరించడంతో ట్రాఫిక్ పరిస్థితి బుధవారం ఉదయం 6 గంటలకు అదుపులోకి వచ్చింది. ఈ విషయంలో శ్రమించి న పోలీసులను పలువురు అభినందించారు. ఇట్టి విషయమై పోలీసు యస్.ఐ.సాయికిషోర్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# సింగరేణి విస్తరణకు నైనీ గని

**ప్రజా పాలనలో ఇతర రాష్ట్రాలకు సింగరేణి విస్తరణ**

**ఒడిశాలో సింగరేణి గని ఏర్పాటు.. యావత్తు తెలంగాణకే గర్వకారణం**

**సింగరేణి చరిత్రలో నైనీ గని ప్రారంభం ఒక సువర్ణాధ్యాయం**

**ఒడిశాలో నైనీ గనిని వర్చువల్‌గా ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి**

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 16 (మహా):** సింగరేణి సంస్థ తన 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించుకోవడం ఒక సువర్ణ అధ్యాయమని, ఒడిశా రాష్ట్రంలో నైనీ గని ప్రారంభంతో సింగరేణి తన విశ్వవ్యాప్త విస్తరణకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు పేర్కొన్నారు. బుధవారం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ నుంచి ఆయన ఒడిశా రాష్ట్రంలో సింగరేణి చేపట్టిన నైనీ బొగ్గు బ్లాక్ ను వర్చువల్ గా ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒడిశాలో గని ప్రారంభించడం సింగరేణి సంస్థ కే కాకుండా యావత్తు తెలంగాణ రాష్ట్రానికి ఒక ఆనందకరమైన సందర్భం అన్నారు. ఈ బొగ్గు బ్లాక్ను సింగరేణి కి కేటాయించి తొమ్మిది ఏళ్ళు అయినప్పటికీ వివిధ రకాల అనుమతులు అందడంలో జాప్యం వల్ల ప్రారంభానికి నోచుకోలేదన్నారు. ఏడాది క్రితం ప్రజా ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, తాను కేంద్ర బొగ్గు శాఖ మంత్రిని పలుమార్లు కలిసి పూర్తి అనుమతులకు సానుకూలత సాధించామన్నారు. ప్రభుత్వం చూపిన ప్రత్యేక చొరవ వల్లే ఏడాదిలోనే దీనిని ప్రారంభించుకోవడం ప్రజా ప్రభుత్వానికి సింగరేణి అభివృద్ధిపై ఉన్న నిబద్ధతను తెలియజేస్తుందని పేర్కొన్నారు. నేడు ఒడిశాలో ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాకు సింగరేణి విస్తరణలో ఒక తొలి అడుగు గా ఆయన అభివర్ణించారు. ఇక్కడి నుండి ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు కూడా సింగరేణి విస్తరిస్తుందన్నారు. త్వరలో సింగరేణి గ్లోబల్ కంపెనీగా రూపుదిద్దుకోనుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నైనీ గని ప్రారంభానికి సహకరించిన కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డికి, ఒడిశా ప్రాంతానికి చెందిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీకి, స్థానిక ఎమ్మెల్యే అగస్తీ బెహరా, ఇతర ప్రజాప్రతినిధులకు తన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఒడిశాలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఒక చరిత్రాత్మక సందర్భమని, ఇది సింగరేణి అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. నైనీ బొగ్గు గని వద్ద జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అగస్తి బెహరా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, తమ ప్రాంతంలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ గనికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. అంగూల్ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తమ రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి, సింగరేణి సీఎండీకి తన శుభాకాంక్షలు తెలియజేశారు. నైనీ నుంచి ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరాం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చూపిన ప్రత్యేక చొరవ, సహకారం వలన నైనీ బొగ్గు బ్లాక్ ను ఈ రోజు ప్రారంభించుకో గలిగామన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గ నిర్దేశంలో థర్మల్ పవర్ ప్లాంట్ను కూడా ప్రారంభిస్తామని, మరిన్ని అభివృద్ధి, విస్తరణ కార్యక్రమాలను విజయవంతంగా చేపడతామన్నారు. కార్యక్రమంలో ప్రజా భవన్ నుంచి ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఓఎస్డీ సురేందర్ రెడ్డి, సింగరేణి ఈడీ(కోల్ మూమెంట్) ఎస్డి.ఎం.సుభానీ పాల్గొనగా.. నైనీ నుంచిసంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, నైనీ జీఎం టి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**అంగూల్ అభివృద్ధికి పూర్తి కృషి**

గత ఏడాది జులైలో తన ఒడిశా పర్యటన సందర్భంగా అంగూల్ ప్రాంత అభివృద్ధికి తాను ఇచ్చిన ప్రతీ హామీని త్వరలోనే సింగరేణి సంస్థ అమలు జరుపుతుందని, ఆ ప్రాంత సర్వతో ముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ అని, కేవలం వాణిజ్యం కోసం పనిచేసే కంపెనీ కాదని, సామాజిక స్పృహతో ఇక్కడ కార్యక్రమాలు చేపడతామని భరోసా ఇచ్చారు. అంగూల్ ప్రాంత ప్రజల ఉపాధి అవకాశాలు మరింతగా మెరుగుపరచడం కోసం 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని కూడా నైనీ కి సమీపంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి సంబంధించిన స్థల సేకరణకు ఒడిశా ప్రభుత్వం సహకరించాల్సిందిగా కోరారు. ఇతర రాష్ట్రంలో తొలిసారిగా బొగ్గు తవ్వకం ప్రారంభించిన సింగరేణి, ఈ గనిని ఆదర్శప్రాయంగా నిర్వహించాలని కోరారు. తెలంగాణ ప్రజలందరి తరపున, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తరపున ఒడిశా రాష్ట్ర యావత్ ప్రజానీకానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ప్రజలకు అందని సంక్షేమ అభివృద్ధి ఫలాలు

**కారేపల్లి, మహా:** గ్రామాలలో ప్రజలకు సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందరి ద్రాక్ష గానే ఉన్నాయని సూపియం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వజ్జా రామారావు కమిటీ సభ్యులు అజ్మీర శోభన్ బాబు, యనమనగండ్ల రవి లు విమర్శించారు. బుధవారం కారేపల్లి మండలం ఎర్రబోడు, చీమలపాడు, పాటిమీదిగుంపు గ్రామాల్లో ప్రజాసమస్యలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. , రైతులకు రుణమాఫీ, రైతు భరోసా 70శాతం మందికి అందలేదని, ఇందిరా ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు అమలు ఊసే లేదని సర్వేలో



ప్రజలు తెలిపారన్నారు. అంతర్గత రహదారులు అధ్వానంగా ఉన్నాయని, మంచినీటి సమస్య, విద్యుత్ సమస్యలు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఉపాధి హామీ బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతుందని, గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్ లేక పనుల కల్పన సరిగా జరగడం లేదన్నారు. ప్రభుత్వం గ్రామాలకు నిధులు ఇవ్వకపోవడం పారిశుధ్య సమస్యలు పట్టి పీడిస్తున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా పోరాటం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ సర్వేలో సీపీఐ(ఎం) నాయకులు కరపటి సీతారాములు, కల్తి రామచంద్రయ్య, కరపటి లక్ష్మయ్య, రాచర్ల రణధీర్ , భారతి లక్ష్మి, ధరావత్ వినోద్, కిషన్, మంగిలాల్, నరసింహారావు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తో మాజీ ఎంపిటిసి ఆత్మహత్య



**దమ్మపేట ,ఏప్రిల్ 16 మహా :** అప్పుల బాధ తాళలేక మాజీ ఎంపిటిసి మడిపల్లి శ్రీనివాసరావు (45)మంగళవారం అర్ధరాత్రి ఆత్మహత్య కు పాల్పడిన ఘటన మండల పరిధిలోని మందలపల్లిలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు ఇటీవల చెరకు వ్యవసాయ సాగు లో తీవ్ర నష్టం వాటిల్లినట్లు తెలిపారు. అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య యత్నానికి పాల్పడిన ట్లుతెలిపారు.సత్తుపల్లి ప్రభుత్వ వైద్యశాల కు ప్రైవేట్ ఆంబులెన్సులో తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.పోస్టుమార్టం నిమిత్తం అశ్వారావుపేట కు తరలించారు. ఈ విషయం పై కుటుంబ సభ్యులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు అందించారు. కాగా మృతునికి భార్య ,ఇద్దరు కొడుకులు ఉన్నట్లు తెలుస్తోంది.



# డంపింగ్ యార్డ్ తరలించి గోదావరి పవిత్రతను కాపాడాలి

**మహా భద్రాచలం:** పట్టణంలో సేకరించిన చెత్త తీసుకువచ్చి గోదావరి ఒడ్డున వేయడంతో గోదారి నీరు కలుషితమై హానికరంగా తయారవుతుందని పంచాయతీ అధికారులు వెంటనే డంపింగ్ యార్డ్ ను గోదారి కరకట్ట వద్ద నుండి తరలించి నదీ పవిత్రతను కాపాడడంతో పాటు ప్రజారోగ్యాన్ని కాపాడాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి డిమాండ్ చేశారు. సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పట్టణంలో నివాస ప్రాంతాలలో స్థానిక సమస్యలపై పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్థానిక సమస్యలు సర్వే బుధవారం ఒకటో వార్డు రామాలయం ఏరియా ప్రాంతంలో కొనసాగింది. ఈ సందర్భంగా పలు స్థానిక సమస్యలను సిపిఎం బృందం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ, దక్షిణ అయోధ్యగా పిలవబడుతున్న భద్రాచల సీతారాముల దేవాలయం దాని పరిసర ప్రాంతాల లో ఉన్న ప్రజలు రాత్రులు నిద్రపోయే పరిస్థితి కూడా లేదని విపరీతమైన పొగతో ఊపిరి ఆడక ఊపిరితిత్తులు పాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో నివసించే కొంతమందికి క్యాన్సర్ కూడా వచ్చినదని ఊళ్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు అన్నిటిని కాల్చడం వల్ల క్యాన్సర్ కారకాలు ఎక్కువ అవుతున్నాయని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని విమర్శించారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి సుందరయ్య నగర్ లో ఏర్పాటు చేసిన అధునాతనమైన డంపింగ్ యార్డ్ ను నిర్మించి తడి చెత్తను పొడి చెత్తను వేరుచేసి వాటిని ఫైరింగ్ పిల్స్ గా మారుస్తున్నామని చెప్పినప్పటికీ అది పూర్తిస్థాయిలో అమలు కానందువలన ఇప్పటికీ రామాలయ పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలు విపరీతమైన బాధలు పడుతున్నారని అన్నారు. గ్రామపంచాయతీకి ఇన్చార్జిగా ఉన్న, పిఓ దీనిపై దృష్టి సారించి గోదావరి నదిలో రామాలయ పరిసరాలలో భద్రాచలంలోని వ్యర్థ పదార్థాలు అన్ని వేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా భద్రాచలంలోనీ మురుగు నీరు యాత్రికులు స్నానాలు చేసే రేవు వద్ద కలవడంతో ఎంతో భక్తి భావంతో వచ్చే యాత్రికులు మురుగునీటిలో స్నానాలు ఆచరించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని నర్సారెడ్డి అన్నారు. వెంటనే ఆ డ్రైనేజీ వాటర్ ని కిందకి మళ్ళించాలని గోదావరి నీటిలో కలవ కుండ చర్యలు తీసుకోవాలని లేకపోతే స్థానిక ప్రజలను సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ధనకొండ రాఘవయ్య ,శాఖ కార్యదర్శి ,ఆది, వెంకన్న,పోసి స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## ప్రధానోపాధ్యాయుడికి ఘనంగా వీడ్కోలు

**మహా భద్రాచలం:** శ్రీ నన్నపనేని మోహన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులిపాటి రామకృష్ణ పదవి విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 29 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలు అందించి ఎందరో విద్యార్థులను తీర్చి దిద్దిన రామకృష్ణని ఉపాధ్యాయ బృందం, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు,మండల విద్యా వనరుల కేంద్రం వారు, విద్యార్థులు ఘనంగా, శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా భద్రాచలం మండల విద్యా శాఖధికారిణి తోటమల్ల రమ , జిల్లా విద్యా శాఖ కార్యాలయ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్, పీజీ హెడ్ మాస్టర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు మాధవరావు, శ్రీరాముల శ్రీనివాస్, స్కూల్ కాంప్లెక్స్ నుండి రాజా శ్రీనివాస్, రామకృష్ణ, స్కూల్ స్టాఫ్ సెక్రటరీ బి. కృష్ణ,పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## అవాస్తవాలు ప్రచారం చేస్తే చట్ట ప్రకారం చర్యలు

**మహా భద్రాచలం:** స్వామి వారి కళ్యాణం తలంబ్రాలు పంపిణీ విషయంలో సోషల్ మీడియా వేదికగా కొందరు కావాలని అవాస్తవాలు ప్రచారం చేయడంపై భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం ఉద్యోగుల సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండించారు. ఈ. ఓ మరియు ఉద్యోగులను కించపరిచే విధంగా, దేవస్థానం ప్రతిష్టను దిగజార్చే విధంగా ఎవరు పోస్టులు పెట్టినా, వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఒక ప్రకటనలో హెచ్చరించారు.తలంబ్రాలు పంపిణీ విషయంలో ప్రత్యేక సిబ్బందిని నియమించి జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని, ప్రముఖులకు, మీడియా అందరికి తలంబ్రాలు పంపిణీ చేశామని అన్నారు.దేశ వ్యాప్తంగా భక్తులకు తలంబ్రాలు వివిధ సంస్థల సహకారంతో పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు.

## నేడు నేలకొండపల్లిలో భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు



**నేలకొండపల్లి, ఏప్రిల్ 16 మహా:** మండల కేంద్రంలోని ప్రజల భూ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూ భారతి, నూతన ఆర్ ఓ ఆర్ చట్టం పై నేడు నేలకొండపల్లి మండల కేంద్రంలోని వాసవి భవన్ లో అవగాహన సదస్సు జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగే ఈ సదస్సుకు ఇతర రెవెన్యూ శాఖ అధికారులు, నిపుణులు పాల్గొని సందేహాలను నివృత్తి చేస్తారని పేర్కొన్నారు. కావున రైతు సోదరులు, భూ యజమానులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## అంబేద్కర్ జయంతి సభలో ఉపాధ్యాయుడి రాజకీయ వ్యాఖ్యలు

**ఖమ్మం, ఏప్రిల్ 16, మహా:** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఖమ్మం పట్టణంలో జరిగిన అధికారిక కార్యక్రమంలో ఓ ఉపాధ్యాయుడు చేసిన రాజకీయ వ్యాఖ్యలు కలకలం రేపాయి. పదవ తరగతి బోర్డు పరీక్షల ప్రత్యేక పర్యవేక్షణ కేంద్రంలో, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయుల సంఘానికి చెందిన నాగమల్లేశ్వరరావు ప్రధాన వక్తగా పాల్గొన్నారు. అయితే, ఈ సభలో డాక్టర్ అంబేద్కర్ జీవిత విశేషాలు, రాజ్యాంగ సూత్రాలు, సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలపై దృష్టి పెట్టాల్సిన సందర్భంలో నాగమల్లేశ్వరరావు ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ విధానాలను విమర్శించారు. ఇది అధికారిక వేదికపై అసంబద్ధ వ్యాఖ్యలుగా భావించిన బీజేపీ ఖమ్మం జిల్లా నాయకులు దీని మీద అభ్యంతరం వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారికి వినతిపత్రం సమర్పించి, సంబంధిత ఉపాధ్యాయుడిపై విచారణ జరిపి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు అల్లిక అంజయ్య, వీరవెల్లి రాజేష్ గుప్తా, కుమిలి శ్రీనివాస్, బండ్ల రీగన్ ప్రతాప్, కందుల శ్రీకృష్ణ పాల్గొన్నారు.

## అక్రమ కేసులు బనాయించే సంస్కృతి ప్రభుత్వానికి లేదు

**దమ్మపేట ,ఏప్రిల్ 16 మహా :** కాంగ్రెస్ ప్రభుత్వం లో అక్రమ కేసులు బనాయించే నీచ సంస్కృతి లేదని , ప్రజా ప్రభుత్వం పై బిఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అద్యక్షులు రేగా కాంతారావు చేసిన వ్యాఖ్యలను అశ్వారావుపేట నియోజకవర్గ ఎన్.ఎస్.యు.ఐ అద్యక్షులు ఈశ్వరప్రగడ నాగభూషణం ఖండించారు. మండలంలో మంగళవారం జరిగిన బిఆర్ఎస్ రజతోత్సవ సభ కార్యకర్తల సన్నాహక సమావేశానికి హాజరైన రేగా , కాంగ్రెస్ పార్టీపై చేసిన విమర్శలకు నాగభూషణం స్పందించారు. “పింక్ బుక్ పెట్టి ,ప్రతి లెక్క రాస్తున్నాం , ప్రభుత్వం ఎల్లప్పుడూ కాంగ్రెస్ కే ఉండదు.ఈ సమయంలో ఎవరైతే అధికారులు కానివ్వండి లేదా రాజకీయ నాయకులు ఐనా బిఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదంటూ…” రేగా కామెంట్స్ చేయడాన్ని ఎన్.ఎస్.యు.ఐ నాయకులు బుధవారం ఖండించారు. ప్రజా పాలనలో అరాచకాలకు తావు లేదని ,మళ్ళీ కాంగ్రెస్ కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా ఎక్కడైనా కామెంట్స్ చేస్తే చూస్తూ ఉరుకోబోమని ,అధికారం లేక ఎలా మాట్లాడుతున్నారో ఆలోచించుకోలేక పోతున్నారని అన్నారు.ఎమ్మెల్యే జారే అడుగు జాడల్లో ఈ ప్రాంత నాయకులు ,ప్రజలు సుభిక్షంగా ఉన్నారని ,ఎక్కడ నుండో వచ్చి ఈ ప్రాంతంలో రాజకీయ విద్వేషాలు పెంచే ప్రయత్నాలు మానుకోవాలని అన్నారు. గత పాలనలో ఎన్ని అక్రమకేసులు బనాయించారో అందరికీ తెలిసిందే అన్నారు.

## సిరిపురంలో వరి ధాన్యం సేకరణ కేంద్రం ప్రారంభం



మధిర ,ఏప్రిల్ 16:మహా: మధిర మండలం సిరిపురం గ్రామ రైతు వేదిక వద్ద, ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం సేకరణ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ, రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు కాకుండా ప్రభుత్వ కేంద్రాల్లోనే అమ్మాలని సూచించారు. సన్న రకం వడ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తోందని తెలిపారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తార్పాలిన్ కవర్లు వాడాలని సూచించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్రాలు ఏర్పాటు చేసిన మల్లు భట్టి విక్రమార్కకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి, ఆత్మ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర్ల రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, సీనియర్ నేతలు వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, ఖమ్మంపాటి సునందరావు, నంద్రు విజయరావు, ఐకెపి సభ్యురాళ్లు యామాల రాధా, శీలం వెంకటరావమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మెయిన్ హాస్పిటల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 16 (మహా): సింగరేణి కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పెరిగిన పని భారం కనుగుణంగా రోజువారి విధులకు తీసుకునే కార్మికుల సంఖ్యను పెంచాలని,రక్షణ చర్యలు చేపట్టాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసి ఆధ్వర్యంలో బుధవారం మెయిన్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ కిరణ్ రాజ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యు కిష్టోఫర్ లు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలు పైగా పనిచేస్తున్న హౌస్ కీపింగ్ మరియు క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులు అరకొర మస్టర్లతో, చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి నెలకు కనీసం 26 మస్టర్లు వచ్చేటట్లుగా చర్యలు చేపట్టాలని నాయకులు కోరారు.సింగరేణి మెయిన్ హాస్పిటల్ రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో కాంట్రాక్ట్ కార్మికులకు పెరుగుతున్న పని భారాన్ని పరిగణలోకి తీసుకోవాలని,వారికి మెరుగైన వైద్యం,సరైన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్,విజయ్,రమేష్, రాంబాబు,లలిత, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా హక్కుల రక్షణ కమ్యూనిస్టుల బాధ్యత

## యర్రా శ్రీకాంత్ సంస్మరణ సభలో కమ్యూనిస్టు నేతల ప్రకటనలు













ఖమ్మం – మహా: ప్రజా హక్కుల పరిరక్షణ కమ్యూనిస్టు పార్టీల ప్రధాన బాధ్యత అని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు స్పష్టం చేశారు. మధురైలో జరిగిన 24వ పార్టీ మహాసభల్లో ఆహారం, నివాసం, ఉపాధి, విద్య, ఆరోగ్యం, వృద్ధాప్యంలో పింఛన్లను పథకాలుగా కాకుండా హక్కులుగా గుర్తించాలని తీర్మానించామని తెలిపారు. ఈ తీర్మానాల అమలుకు ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని, అలాంటి ఉద్యమాలకే అంకితమైపోయిన యర్రా శ్రీకాంత్ కు ఇది నిజమైన నివాళి అని అన్నారు. బుధవారం ఖమ్మం త్రీటౌన్ బోస్ బొమ్మ సెంటర్లో జరిగిన యర్రా శ్రీకాంత్ సంస్మరణ సభలో రాఘవులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్వేచ్ఛావాణిజ్యంపై ఆంక్షలు విధిస్తున్నారని, హెచ్1బీ వీసాలు, గ్రీన్ కార్డులపై కూడా నిషేధ చర్యలు తీసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిణామాల వల్ల ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య రంగంలో తీవ్ర ప్రభావం పడుతుందని చెప్పారు.

### దోపిడీ, అసమానతలపై ఉద్యమాలు అవసరం - జాన్ వెస్లీ

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ దోపిడీ, అసమానతలపై తీవ్ర పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. శాస్త్రీయ ఆలోచనలు పెరుగుతున్న తరుణంలో మూఢనమ్మకాలు, మనువాద ధోరణులకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలతో మమేకమై నడిచిన యర్రా శ్రీకాంత్ వంటి నాయకుడు పోవడం కమ్యూనిస్టు ఉద్యమానికి నష్టం అని పేర్కొన్నారు. ఈ సంస్మరణ సభలో సీపీఐ(ఎం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీహెచ్ బాబూరావు, తెలంగాణ రాష్ట్ర నాయకులు ఎస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, బండారు రవికుమార్, మచ్చా వెంకటేశ్వర్లు, బుగ్గవీటి సరళ, గుర్రం ఉమామహేశ్వరరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు, ఇతర నేతలు పాల్గొన్నారు. యర్రా శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భార్య సుకన్య, కుమారులు రంజిత్, శ్రవంత్, జ్ఞానేశ్, రమేష్, గోపి, నాగరాజులు పాల్గొన్నారు.

### కష్టకాలంలో గుర్తొచ్చేది కమ్యూనిస్టులే: తమ్మినేని

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ ట్రంప్ చర్యల వల్ల చైనా ఉత్పత్తులపై భారీ పన్నులు విధిస్తున్నారని, దీనిపై ప్రధాని మోదీ స్పందించకపోవడం శోచనీయమన్నారు. ప్రపంచ వాణిజ్య వ్యవస్థపై అమెరికా ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. 'బతుకే భారమయ్యే రోజుల్లో కాపాడేది కమ్యూనిస్టులే' అని వ్యాఖ్యానించారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 16 (మహా):** జిల్లా రహదారులపై ప్రమాదాలు జరగకుండా సమగ్రమైన రహదారి భద్రత ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. జిల్లాలో ఎక్కువ నిడివి కలిగిన జాతీయ రహదారులతో పాటు, ఆర్అండ్‌బీ, పంచాయతీ రహదారులు ఉన్నాయని తెలిపారు. బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో రహదారి భద్రతపై జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా రోడ్డు ప్రమాదాలు ఎక్కడెక్కడ జరుగుతున్నాయో ఆ స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ చికిత్స నిమిత్తం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ తరఫున ప్రణాళిక రూపొందించాలని డీఎంహెచ్‌వో ను ఆదేశించారు. ముందుగా జాతీయ రహదారులు, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ట్రాన్స్‌పోర్ట్, పోలీస్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయికి



వెళ్లి రహదారి ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న గుర్తించిన ప్రదేశాలలో రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు గల కారణాలపై అధ్యయనం చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన తర్వాత ప్రాణాలు పోకుండా తక్షణమే ఆసుపత్రులకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉన్న దగ్గరి రహదారులు, హాస్పిటళ్లను ఎంపిక చేయాలని తెలిపారు. అదేవిధంగా అంబులెన్స్‌లు, ట్రామా కేంద్రాలపై ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ప్రమాదాలు సంభవించకుండా రహదారులపై సైన్ బోర్డులతో పాటు, రేడియం స్టిక్కర్లు, జీబ్రాలైన్లు, స్టాపేజీలు వంటి వాటిని ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో మోటార్ వాహనాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి అధికమవుతున్నాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, ఆర్ అండ్ బి ఈ వెంకటేశ్వరరావు, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,డి సి హెచ్ ఓ రవిబాబు, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగులపై ప్రత్యేక నిఘా

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 16 (మహా): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని పోలీసు అధికారులందరితో బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు నేర సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా మార్చి నెలలో విధుల పట్ల అంకితభావంతో పనిచేసి ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం జిల్లాలోని పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి బాధ్యతగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. క్రికెట్ బెట్టింగులు, ప్రభుత్వ నిషేధిత గంజాయి అక్రమ రవాణా మరియు ఇతర సాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా సమగ్ర విచారణ చేపట్టి నేరస్తులకు శిక్షపడేలా పనిచేయాలని తెలిపారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ కృషి




చేయాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూకోల్ట్స్ వాహనాలు నిత్యం రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, డయల్ 100 నకు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలబడాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులు,సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,డీసీఆర్బీ సీఐ శ్రీనివాస్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్ మరియు సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.